రాగం : మోహన (క), భూప్ (హిం)
తాళం : ఆది (క), కహరువా (హిం)

రచన : కీ॥శే॥ డా॥ దాశరథి
సంగీతం : ఉపద్రష్ట కృష్ణమూర్తి
గానం : బృందగానం

# 31. విశాల భారతదేశం మనది

ప॥ విశాల భారతదేశం మనది

హిమాలయాలకు నిలయమిది

ఇలాంటి దేశంలో ప్రజలంతా

విశాల హృదయంతో మెలగాలి ॥విశాల॥

చ॥1 మతాలు వేరైతే నేమి - భాషలు వేరైతే నేమి

భారతీయులం అందరం - భారతదేశం సుందరం ॥విశాల॥

చ॥2 ద్వేషం రోషం తొలగాలి - ప్రేమ స్నేహం చెలగాలి

బుద్ధ గాంధీల బోధనలే - తొలగించును మన వేదనలే ॥విశాల॥

చ॥3 ప్రేమ పతాకం చేతగొని - ఐక్య పథంపై పయనిద్దాం

త్యాగశక్తి మన మహాయుధంగా - దేశ శత్రువుల నెదిరిద్దాం ॥విశాల॥